APTEL/ RNI /2025/65981

# పొలిటికల్ పవర్

సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక

Cell : 7780443591, www.politicalpower.in,
e-mail : politicalpower2021@gmail.com

POLITICAL NEWS 9 (PN9TV)

NVR tv ప్రతి మాట జనం కోసం

NAMA BORADCASTING PVT. LTD.

Voice of A.P. & Telangana BHARAT TELUGU TV

సంపుటి : 4 సంచిక : 205 | బుధవారం, 29-05-2025 | ఎడిటర్ : నామ వినోద్ | పేజీలు : 12 వెల : 2-00

## జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఏకగ్రీవ ఎన్నిక

### 12వ సారి టీడీపీ అధినేతగా ప్రమాణం



**పొలిటికల్ పవర్ న్యూస్:** టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఈ పదవిలో రెండేళ్లు కొనసాగుతారు. బుధవారం కడప మహానాడు వేదికపై జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ఫలితాన్ని ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల రామయ్య ప్రకటించారు. చంద్రబాబు నామినేషన్‌ను 21 మంది ప్రతిపాదించారు. వీరిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, పొలిట్‌బ్యూరో సభ్యులు, కార్యకర్తలు ఉన్నారు. అనంతరం చంద్రబాబుతో వర్ల రామయ్య ప్రమాణస్వీకారం చేయించారు. 1995లో ఆయన మొదటిసారి పార్టీ పగ్గాలు చేపట్టారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

## అన్నదాతకు మద్దతు!

- వరి సహా 14 పంటలకు కనీస మద్దతు ధర పెంపు
- ధాన్యానికి రూ.69, పెసలకు 86,
- పత్తికి 589, ఆవాలకు 820 పెంపు
- ఖరీఫ్ సీజన్ నుంచే అమలు
- స్వల్పకాలిక రుణాలు కొనసాగింపు
- కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు ఖర్చుకు, మద్దతుకు పొంతనే లేదు: రైతు సంఘాలు





**న్యూఢిల్లీ, మే 28 , పొలిటికల్ పవర్ న్యూస్:** దేశంలో వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరలను(ఎంఎస్‌పీ) పెంచుతూ కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. వరి, పప్పుధాన్యాలు, నూనె గింజలు సహా మొత్తం 14 రకాల ఉత్పత్తులకు మద్దతు ధరలను పెంచింది. వరికి 3 శాతం, పప్పుధాన్యాలు 5.96 శాతం, నూనె గింజలకు 9 శాతం చొప్పున ఎంఎస్‌పీ పెరగనుంది. పెంచిన ధరలు 2025-26 ఖరీఫ్ సీజన్ నుంచే అమల్లోకి వస్తాయని కేంద్రం ప్రకటించింది. బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఎంఎస్‌పీ పెంపునకు ఆమోదం తెలిపింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందుగానే రావడంతో ఖరీఫ్ పంటల సాగు పెరుగుతుందన్న అంచనాల నేపథ్యంలో మద్దతు ధరలపై దృష్టి పెట్టినట్టు కేంద్ర వ్యవసాయ శాఖ తెలిపింది. కేబినెట్ సమావేశం అనంతరం.. కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ.. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రెండు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిపారు. ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరల పెంపుతోపాటు స్వల్పకాలిక వడ్డీ రుణ పథకంపై కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. సాధారణ, ఏ-గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాకు రూ.69 చొప్పున పెంచినట్టు తెలిపారు. ఇక, క్వింటా ఆవాలుకు రూ.820, రాగులకు రూ.596, నువ్వులకు రూ.579 పెంచినట్టు చెప్పారు. కౌలు, ఎరువులు, విత్తనాలు, పంట కోత, రవాణా, వృథా, ఇంధనం, కూలి ఖర్చులన్నీ లెక్క కట్టి, కనీస మద్దతు ధరలను నిర్ణయించినట్లు మంత్రి వివరించారు. సగటు ఉత్పత్తి వ్యయాన్ని అంచనా వేసి, రైతులకు లాభదాయకంగా కనీస మద్దతు ధరలు నిర్ణయించామన్నారు.

**రుణ సదుపాయం కొనసాగింపు**

రైతులకు స్వల్పకాలిక సరసమైన వడ్డీ రుణ పథకాన్ని 2025-26లోనూ కొనసాగించాలని కేంద్రం నిర్ణయించింది. కిసాన్ క్రెడిట్ కార్డు(కేసీసీ)లు ఉన్న రైతులకు సవరించిన స్వల్పకాలిక రుణాలను అందించనున్నారు. ప్రస్తుతం ఉన్న 1.5 శాతం వడ్డీ రుణాలను యథాతథంగా కొనసాగించనున్నట్టు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ పథకాన్ని కొనసాగించడం వల్ల ఖజానాపై రూ.15,640 కోట్ల భారం పడుతుందని చెప్పారు. కేసీసీ ఉన్న రైతులు గరిష్ఠంగా రూ.3 లక్షల వరకు రుణాన్ని పొందవచ్చని తెలిపారు. కాగా, దేశంలో 7.75 కోట్ల మందికి కిసాన్ క్రెడిట్ కార్డులు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.

## చరిత్ర సృష్టించేలా యోగా డే

- 26 జిల్లాల్లో 26 థీమ్‌లతో నిర్వహిస్తాం
- యోగాంధ్ర తీర్మానంపై చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా లక్ష ప్రదేశాల్లో కార్యక్రమాలు
- 2 కోట్ల మందికిపైగా భాగస్వామ్యం లక్ష్యం
- గ్రామ స్థాయి వరకు కమిటీల ఏర్పాటు



**అమరావతి, మే 28, పొలిటికల్ పవర్ న్యూస్:** రాష్ట్రాన్ని యోగాంధ్రగా మార్చాల్సిన బాధ్యత అందరిపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మహానాడు రెండో రోజున యోగాంధ్ర తీర్మానంపై ఆయన మాట్లాడారు. 'రోజువారీ పనుల కారణంగా ప్రతి ఒక్కరూ ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. గత ఐదేళ్లు రాష్ట్ర ప్రజలంతా అనునిత్యం భయం, ఒత్తిడిలో ఉన్నారు. ఎవరిపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తారో తెలియక ఇబ్బందులు పడ్డాం. యోగాను ప్రతి ఒక్కరూ సాధన చేయాలి. దీంతో శక్తి, ఏకాగ్రత పెరుగుతుంది. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిద్దామని ప్రధాని మోదీ కోరారు. మీ అందరిపై నమ్మకంతో చరిత్ర సృష్టించేలా యోగాడే నిర్వహిస్తామని ఆయనకు మాట ఇచ్చా. యోగా డేని ఘనంగా నిర్వహించి ఏపీని ప్రపంచ పటంలో నిలబెడదాం. యోగా దినోత్సవాన్ని ఆర్కే బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు 5 లక్షల మందితో నిర్వహించబోతున్నాం. ఇలా ఒకే చోట 5 లక్షల మందితో యోగాడే నిర్వహించడం ఎక్కడా జరగలేదు. యోగా డే రోజు రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది యోగాలో పాల్గొనేలా లక్ష్యం పెట్టుకున్నాం. ఇంతకు ముందు గుజరాత్‌లో 1.53 లక్షల మందితో యోగా నిర్వహించారు. ఆ రికార్డును తిరగరాసేలా యోగా డే నిర్వహించబోతున్నాం. 20 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు అందిస్తాం. 26 జిల్లాల్లో 26 థీమ్‌లతో యోగా డే నిర్వహిస్తున్నాం' అని చంద్రబాబు తెలిపారు.

**యోగాంధ్ర అమలుకు మార్గదర్శకాలు విడుదల**

వచ్చే నెల 21న ప్రధాని మోదీ విశాఖపట్నంలో పాల్గొననున్న యోగాంధ్ర సభ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తోంది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను తాజాగా విడుదల చేసింది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వివిధ స్థాయిలో పోటీలు నిర్వహించి విజేతలు జూన్ 21న విశాఖపట్నంలో ప్రధాని పాల్గొనే కార్యక్రమంలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయా స్థాయిల్లో ప్రతిభ చూపిన వారికి అవార్డులు ప్రకటిస్తారు. రాష్ట్రస్థాయిలో అమరావతిలో గ్రాండ్ ఫైనల్ కూడా నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తారు. జూన్ 21న రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మందికిపైగా యోగా కార్యక్రమాల్లో పాల్గొనేలా చేయాలని ప్రణాళికలు రూపొందించారు. గ్రామ, వార్డు సచివాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, పరిశ్రమలు, పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు సుమారు లక్ష చోట్ల యోగా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్‌గా, ఎస్పీ వైస్‌చైర్మన్‌గా, జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారిగా, మండలస్థాయిలో ఎంపీడీవో/మున్సిపల్ కమిషనర్ చైర్మన్‌గా గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి/వార్డ్ సెక్రటరీ చైర్మన్‌గా కమిటీలు ఏర్పాటు చేశారు.

## తెలుగుజాతి విశ్వఖ్యాతి తీర్మానం ఆమోదం

### - లోకేశ్ ప్రవేశపెట్టిన ఆరో శాసనంపై చర్చ



**కడప, మే 28, పొలిటికల్ పవర్ న్యూస్:** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తొలిరోజు మంగళవారం మహానాడులో ఆరు శాసనాలను ప్రతిపాదించారు. అందులో ఐదింటిపై తొలిరోజే తీర్మానాలను ప్రవేశపెట్టి, ఆమోదించారు. ఆరో శాసనం 'తెలుగుజాతి-విశ్వఖ్యాతి' అంశాన్ని రెండోరోజు బుధవారం ప్రవేశపెట్టి ఆమోదించారు. ఎమ్మెల్యే, పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు ప్రవేశపెట్టగా, టీటీడీ బోర్డు మెంబరు, తెలంగాణ నేత నన్నూరి నర్సిరెడ్డి ఆమోదించారు.

**తెలుగు జాతికి దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి: ఆనంద్‌బాబు**

'తెలుగు జాతికి, భాషకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. చంద్రబాబు విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చి సాంకేతిక, ఐటీ రంగాల్ని ప్రోత్సహించారు. ఇంజనీరింగ్ కాలేజీలు ప్రవేశపెట్టి సాఫ్ట్‌వేర్ రంగానికి బాటలు వేశారు. హైదరాబాద్‌ను సిలికాన్ వ్యాలీగా తీర్చిదిద్ది, హైటెక్‌సిటీ నిర్మాణం చేపట్టి మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి అంతర్జాతీయ కంపెనీలను తీసుకొచ్చారు. బిల్‌గేట్స్, బిల్ క్లింటన్, టోని బ్లెయర్‌ను తెలుగు రాష్ట్రాలకు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుది. తండ్రి ఆశయాలకు అనుగుణంగా లోకేశ్ ఆధ్వర్యంలో తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేస్తారని ఆశిస్తున్నా.'

## రాజ్యసభకు కమల్ హాసన్!


### - మక్కల్ నీది మయ్యం పార్టీకి ఒక సీటు కేటాయించిన డీఎంకే



**చెన్నై, మే 28, పొలిటికల్ పవర్ న్యూస్:** ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత కమల్ హాసన్ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక కానున్నారు. గత ఏడాది లోక్‌సభ ఎన్నికలకు ముందు డీఎంకేతో కుదిరిన ఒప్పందంలో భాగంగా మిత్రపక్షం ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ సీటు దక్కనుంది. రాజ్యసభ సీట్లపై డీఎంకే బుధవారం ఓ ప్రకటన చేసింది. రాష్ట్రం నుంచి ఆరు రాజ్యసభ సీట్లు ఖాళీ అవుతుండగా, వాటిలో ఒక సీటును ఎంఎన్ఎంకు కేటాయించింది. ఈ సీటులో కమల్ హాసన్ పోటీ చేయనున్నారు. కాగా మూడు సీట్లకు అభ్యర్థులను డీఎంకే ప్రకటించింది.

## అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందం?

- వాషింగ్టన్‌లో చర్చలు జరిపిన కేంద్ర మంత్రి గోయెల్, వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్
- జూన్‌లో భారత్‌కు అమెరికా అధికారులు



**న్యూఢిల్లీ, మే 28, పొలిటికల్ పవర్ న్యూస్:** భారత్, అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదరనుందా? వచ్చే నెలలోనే ఇరుదేశాలూ ఈ మేరకు ఒప్పందం చేసుకోనున్నాయా? అంటే విశ్వసనీయ వర్గాలు అవుననే అంటున్నాయి. ఇరుదేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయని, మధ్యంతర వాణిజ్య ఒప్పందం దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపాయి. జూన్‌లో అమెరికా అధికారుల బృందం భారత పర్యటనకు రానున్నట్లు సమాచారం. కేంద్ర వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి, చర్చలకు ప్రధాన మధ్యవర్తిగా ఉన్న రాజేశ్ అగర్వాల్ గత వారమే నాలుగు రోజుల అమెరికా పర్యటన ముగించుకొన్న సంగతి తెలిసిందే. మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై ఆయన వాషింగ్టన్‌లో అమెరికా అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం. గత వారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయెల్ కూడా అమెరికా పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య మంత్రి హెవార్డ్ లుత్నిక్‌తో రెండుసార్లు భేటీ అయ్యారు. ఒప్పందంపై చర్చలు జరిపారు. భారత్‌పై 26% ప్రతీకార సుంకం విధిస్తామన్న నిర్ణయాన్ని అమెరికా జూలై 9 వరకు వాయిదా వేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇరుదేశాల మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) కంటే ముందుగా జూన్‌లోనే మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని యోచిస్తున్నాయి. మరోవైపు మధ్యంతర వాణిజ్యం ఒప్పందంలో భాగంగా తమ వస్తువులపై 26% ప్రతీకార సుంకాలను పూర్తిగా మినహాయించాలని అమెరికాను భారత్ కోరనున్నట్లు సమాచారం.

# తైక్వాండో పోటీలలో నాంపల్లి గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం

**- తైక్వాండో విజేతలను అభినందించిన డాక్టర్ కోడి శ్రీనివాసులు**

**నాంపల్లి మండలం పొలిటికల్ పవర్ న్యూస్ :**
నాంపల్లి: ఆత్మ రక్షణకు, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి తైక్వాండో ఎంతగానో దోహదపడుతుందని ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. ఈ నెల 25 వ తేదీ ఆదివారం నాడు నల్లగొండలోని సన్ లైట్ తైక్వాండో అకాడమి, రవీంద్ర నగర్ నందు నిర్వహించిన నల్లగొండ జిల్లా తైక్వాండో ఛాంపియన్షిప్ – 2025 పోటీల్లో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాంధీజీ విద్యాసంస్థలలోని విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, పతకాలను సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థుల్లో ఈద.దేవ వర్షిని,రెండవ తరగతి, ఈద.దేవానంద్ రెండవ తరగతి, ఈద.దేవనివాస్ యూకేజీ ముగ్గురు విద్యార్థులు స్వర్ణ పతకాలను, ఈద.యశ్వంత్ రజత పతకము, ఈద. శ్యామల జ్యోతి కాంస్య పతకాలను సాధించారు. వీరిని బుధవారం నాడు గాంధీజీ విద్యాసంస్థల్లో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మెడల్స్ ను, సర్టిఫికెట్స్ ను అందించి అభినందించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయస్థాయి మరియు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలను సాధించి పుట్టిన ఊరుకు , చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి వివిధ వేదికలపై జరిగే



కార్యక్రమాలకు విద్యార్థులను పంపడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, తైక్వాండో ట్రైనర్ నాగిల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలదోపిడీపై చర్యలు ఏవి?

**- జిల్లావిద్యాశాఖఅధికారులు నిద్రమత్తు వీడాలి:**

**కడప పొలిటికల్ పవర్ బ్యూరో మే 28 న్యూస్:**
ఏ.ఐ.యస్.బి రౌండ్ టేబుల్ సమావేశం లో విద్యార్థి సంఘ నాయకులుజిల్లా వ్యాప్తంగా కార్పొరెట్, ప్రైవేట్విద్యాసంస్థలలో ఫీజు దోపిడినే అరికట్టాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఓంశాంతి నగర్ రోడ్ నెంబర్ 8 నందు గల ఏ.ఐ.ఎస్.బి జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కార్యదర్శి జాల జయవర్ధన్, పి.ఎస్.యూ రాష్ట్ర కార్యదర్శిసుబ్బరాయుడు, అఖిల భారత విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్,ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు,వై.ఎస్.ఆర్.యూ జిల్లా అధ్యక్షులు సాయి దత్త, పి.అర్.ఎస్.వై.ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేంద్ర, ఏ.ఐ.బి. ఎస్.ఎస్.జిల్లా కార్యదర్శి జగన్ నాయక్, ఏ ఎస్ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓబయ్య లు మాట్లాడుతూ.కడప జిల్లా వ్యాప్తంగా కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగిస్తూ నిషేధిత పేర్లతో ప్రచారం చేస్తూ, అక్రమ ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు





చర్యలు తీసుకోవడం లేదనివారుప్రశ్నించారు. పాఠశాలలకు ముందు వెనుక ఇంటర్నేషనల్, ఒలంపియాడ్, టెక్నో, ఈ టెక్నో, కాన్సెప్ట్, ఐఐటి, సైనిక్, పబ్లిక్ వంటి పేర్లతో బహిరంగంగా ఫ్లెక్సీలు వేసుకొని ప్రచారం నిర్వహిస్తూ వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనివారుప్రశ్నించారు. పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ వంటి వస్తువులుఅమ్మకూడదని నిబంధనలు చెబుతున్న కూడా అవేమీ తమకు పట్టవు అన్నట్లు కార్పోరేట్, ప్రైవేట్ విద్యా సంస్థలు అధిక రేట్లకు విక్రయిస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికే నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖఅధికారులకు అనేకమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు అమ్ముడు పోయి వాటికి వత్తాసు పలుకుతున్నట్లు అనుమానాలు ఉన్నాయని వారు తెలిపారు.ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారినిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై ఉక్కు పాదం మోపి చర్యలుతీసుకోవాలని లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్, పి.ఎస్.యు జిల్లా కార్యదర్శి గోపి, వైయస్సార్.ఎస్.యూ నగర అధ్యక్షులు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కత్తర్లోభారతీయునికి ప్రాణహని ఉందని ఓ ఆంధ్రప్రదేశ్ వాసి ఆవేదన

**కడప పొలిటికల్ పవర్ బ్యూరో మే 28 న్యూస్:**
కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు చొరవ చూపి ఆంధ్రప్రదేశ్ వాసి ప్రాణాలు కాపాడాలని వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు, అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంపుల్లంపేటమండలపరిధిలోని దళాయపల్లి కి చెందిన కరమళ్ళ ఇబ్రహీం జీవన ఉపాధి కోసం 2016 వ సంవత్సరంలో కత్తర్ కు వెళ్లి 2019 వ సంవత్సరంలో ఓ కత్తరీ తో పరిచయమై ఓ ఫ్యాక్టరీ స్థాపించానన్నారు 2024 ఫిబ్రవరి 1వ తేది విబేధాలు రావడంతో నా 5 లక్షల రియాలు,బండి నాకు ఇచ్చేస్తే నేను వేరే కత్తరీని చూసుకుంటానానడంతో నిన్ను పోలీస్ స్టేషన్ లో వేయించి ఇంటికి పోకుండా చేస్తాననిబెదిరించాడన్నారు, ఫిబ్రవరి 4వ తేదీ న్యాయస్థానంలో కత్తరీ పై కేసు వేసి విజయంసాధించానని కత్తరీ కూడా నా పై మూడు కేసులు వేశాడన్నారు నేను వేసిన కేసు అతను నాపై వేసిన మూడు కేసులలో 16/03/2025 వ సంవత్సరంలో మొత్తం 4 కేసులలో న్యాయస్థనం నాకు అనుకూలంగా తీర్పు ఇచ్చారనిన్యాయస్థానం ఇచ్చిన తీర్పుఆధారాలు,నాకు సంబంధించిన ఆధారాలు తీసుకుని ఇండియన్ ఎంబీసీకి వెళ్లి నా కత్తరీ నాపై ట్రావెల్ బ్యాండ్ చేసాడు అకామా మార్పుకు వేస్తే రద్దు చేస్తున్నాడని నన్ను ఇంటికి పంపడం లేదు వేరే కంపినికి పంపడం లేదని నా పరిస్థితి బాగాలేదని 4 సార్లు ఇండియన్ ఎంబీసీ, హ్యూమన్ రైట్స్ , లేబర్ కోర్టులకు వెళ్లి నాకు న్యాయం చేయమనిఅధికారులను వేడుకుని ఆధారాలన్నీ ఇచ్చిన అధికారులు పట్టించుకోలేదు, న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేసాడు నన్ను ఇబ్బందులు పెడుతున్న కత్తరీ నాలుగు,ఐదు కేసులు మోపడని 27వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు నా మత్తరస్ బ్లాక్ చేయించి అరెస్ట్ వారెంట్ పెట్టించాడని



పోలీసులు సిఐడిలు ఎప్పుడైనా నన్ను పట్టుకుని జైల్లో వేయచ్చునని 29 వ తేదీ ఉదయం 9 గంటలకు న్యాయస్థానంలో వాయిదాకు నన్ను వెళ్లానివ్వకుండా అరెస్ట్ చేయించాలని ఇబ్బందులు పెడుతున్నాడనన్నారు గతంలో నాలుగైదు కేసులు పెట్టాడని నాకు నా కత్తరీతో ప్రాణహాని ఉందని భారతదేశ ప్రధాని, హెూంశాఖ మంత్రి అమిత్ షా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యాశాఖ,ఐటీ మంత్రి నారా లోకేష్, హెూంశాఖ మంత్రి అనితలు నా ప్రాణాలను కాపాడి భారతదేశానికి వచ్చేలా చొరవ చూపాలని బాధితుడు, కుటుంబ సభ్యులు కోరుతున్నారు

# అక్రమార్కులతో అడుగడుగునా కుమ్మక్కైన రిమ్స్ సిఐ, ఎస్సైల ను సస్పెండ్ చేయాలి

**- నిందితులపై నాన్ బెయిలబుల్ సెక్షన్ ల కేసు నమోదు చేయాలి.**

**- ఇంటి కూల్చివేత కేసు విచారణ అధికారిగా డి.ఎస్.పి చేపట్టాలి.**

**- సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ.**

**కడప పొలిటికల్ పవర్ బ్యూరోమే27 న్యూస్:–**
శివానందపురంలో భూమన పిచ్చమ్మ ఇంట్లోకి చొరబడి వారి పై దాడి చేసి బంగారు, నగదు తో పాటు అన్ని రకాల డాక్యుమెంట్స్, సామాన్లు లూటీ చేసి 10 లక్షలకు పైబడి విలువ చేసే ఇంటిని కూల్చివేసినఘటనలో నామమాత్రపు బెయిలబుల్ సెక్షన్ లతో కేసు నమోదు చేసి కాల్ మనీ దందాతో మరో మారు మిలాఖత్ అయిన రిమ్స్ పోలీస్ స్టేషన్ సీఐ సీతారామి రెడ్డి, ఎస్ఐ సుభాష్ చంద్రబోస్ పై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ డిమాండ్ చేశారు.

బుధవారం సిపిఐ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట శివ మాట్లాడుతూ శివానందపురంలో మే 18వ తేదీన దళిత వృద్ధురాలు భూమన పిచ్చమ్మను, ఆమె కుమార్తె పోలియో వికలాంగురాలు వెంకట సుబ్బమ్మ పై బాల గురవయ్యతో పాటు మరో పదిమంది దాడి చేసి ఇంటి నుండి ఈడ్చివేసి, పత్రాలు, బంగారు ఆభరణాలు, డబ్బు మరియు సామాన్లను దోచుకుని 10 లక్షలరూపాయలు పైబడి విలువచేసి ఇంటిని ఆక్రమించి తదనంతరం మే 21వ తేదీన జెసిబి తో ఇంటిని కూల్చిన అమానుషమైన ఘటన దళితుల పట్ల నెలకొన్న వివక్షను, అధికార యంత్రాంగం అజాగ్రత్తను స్పష్టంగా ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కేసులో విచారణ అధికారిగా నిందితులతో కుమ్మక్కైన ఎస్సై సుభాష్ చంద్రబోస్ ఉన్న నేపథ్యంలో వారిని తప్పించి డీఎస్పీ స్థాయి అధికారి చే విచారణ చేపట్టాలన్నారు. ఈ కేసులో బి.ఎన్.ఎస్ సెక్షన్లు309,317,318,75, 73,302,356,131,304 తదితర కఠిన సెక్షన్లను చేర్చి నిందితులందరినీ రిమాండ్ జైలుకు పంపాలన్నారు.
కాల్ మనీ మరియు ఫోర్జరీ ముఠా 2019లో చేసిన ఫోర్జరీ విక్రయ డాక్యుమెంట్ల ఆధారంగా రిమ్స్ సిఐ ఎస్ఐల అండతో చేసిన దౌర్జన్యకాండ పట్ల చట్టం, పోలీస్ వ్యవస్థపై నిందలు పడేలాచేస్తోందన్నారు.ఇంట్లో దోపిడీ జరిగినప్పుడే పోలీసులు స్పందించి ఉంటే పిచ్చమ్మ ఇంటి




కూల్చివేత జరిగేది కాదన్నారు. అడుగడుగునా నిందితులతో కుమ్మక్కైన రిమ్స్ సిఐ,ఎస్ఐల పై జిల్లా ఎస్పీ విచారించి, వారిని సస్పెండ్ చేయాలన్నారు. దళిత వృద్ధురాలు సమస్య పట్ల నిర్లక్ష్యంగావ్యవహరించి నిందితులతో పరోక్షంగా, ప్రత్యక్షంగా కుమ్మక్కైఇంటికూల్చివేతకు కారకులైన రిమ్స్ సిఐ,ఎస్ఐల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ను సైతం నమోదు చేయాలన్నారు. అక్రమార్కులందరికీ కఠిన శిక్షలు పడేంతవరకు, పిచ్చమ్మకు న్యాయం జరిగేంతవరకు పోరాటంచేస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఐనాయకులుపగడపూల మల్లికార్జున, ఆవుల నారాయణ పాల్గొన్నారు,

# కన్నుల పండుగ కడపలో మహానాడు


**మహానాడులో బ్రహ్మంగారిమఠం టిడిపి నాయకులు**

**బ్రహ్మంగారిమఠం పొలిటికల్ పవర్ మే 28 న్యూస్:**
బ్రహ్మంగారిమఠం నుండి రెండవరోజు మహానాడు లో మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు శీలం నరసింహ గౌడ్, పూజ శివయ్య యాదవ్, మాధవ నాయుడు, ఆవుల దస్తగిరి నాయుడు, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మీడియా పాసులు ఫేక్ అంటున్న పోలీసు అధికారిమహానాడు సాక్షిగా మీడియాకు అవమానం..

**కడప పొలిటికల్ పవర్ బ్యూరో మే28న్యూస్:**
మీడియా పాసులు ఫేక్ అంటున్న పోలీసు అధికారిమహానాడు సాక్షిగా మీడియాకు అవమానం.. విధులు నిర్వర్తిస్తున్న మీడియా ప్రతినిధులకు చేదుఅనుభవం.. మహానాడులో మీడియాకు కేటాయించిన పాసులు ఐతే మహానాడు ప్రాంగణం వద్ద కవరేజ్ లో మీడియా పాసులను ఫేక్ అంటూ అడ్డగించిన ఒక పోలీసు అధికారి,అక్రెడిటేషన్ కార్డు, మీడియా పాసులనుచూపించినఅవమానకరంగా మాట్లాడిన ఆ పోలీసుఅధికారి.పక్కన నుంచే కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ దృష్టికి తీసుకెళ్లిన మొహం తిప్పేసి వైనంమరి కడప ఎస్పీ మీడియాకు గుర్తింపు ఇవ్వకపోవడం ఏంటని సందేహాలు మా ఎస్పీనేమీడియాసమస్యనుపట్టించుకోలేదు.అంటూనే మీడియాను నెట్టేసిన ఆ పోలీసు అధికారి.




## టీడీపీజాతీయఅధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు ఎన్నిక.!

**కడప పొలిటికల్ పవర్ బ్యూరోమే28 న్యూస్:–** మహానాడు వేదికగా ప్రకటించిన టీడీపీ నేతలు.30 ఏళ్ల నుంచి టీడీపీ అధ్యక్షుడిగాచంద్రబాబు.1995లో మొదటిసారి పార్టీ పగ్గాలు చేపట్టిన చంద్రబాబు.ప్రతి రెండేళ్లకోసారి టీడీపీ అధ్యక్షుడి ఎన్నిక.

## జిల్లాస్థాయి టైక్వాండో పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి




**పొలిటికల్ పవర్ పోరుమామిళ్ల మండలం రిపోర్టర్ మే 28 న్యూస్:**
7వ జిల్లాస్థాయి టైక్వాండో పోటీలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి పాల్గొన్నారు. ఈ పోటీలు స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు జరిగినవి. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ పోటీలను ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడా పాల్గొని కడప జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలి అని కోరారు. మాస్టర్ నాయబ్ రసూల్ కి టైక్వాండో క్రీడ అభివృద్ధికి పార్టీ తరఫున సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి , నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి , వైస్ ఎంపీపీ సీఎం భాష , జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ , కాశి నాయన మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి , జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు , జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష , వార్డు మెంబర్ హుస్సేన్ పీరా , నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ ( మనీ) గారు, యూత్ లీడర్ చిత్తాప్రణీత్ రెడ్డి , జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పుణ్యశ్లోక లోకమాత రాణి 300వ జయంతి

**పొలిటికల్ పవర్ న్యూస్ నైన్ టివి తెలంగాణ స్టేట్ బ్యూరో సతీష్ :**
మే 28: బుధవారం
పొలిటికల్ పవర్ న్యూస్ 9టీవీ,మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం కొమ్ముగూడెం గ్రామంలో నిర్వహించిన.పుణ్యశ్లోక లోకమాత రాణి అహిల్యబాయి హెూల్కర్.300వ జయంతి సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో.పూజలు నిర్వహించి ఆలయ పూజారి ని సత్కరించి.అహిల్యబాయి గురించి ఆమె చేసిన అనేక దేవాలయాలను పునఃరుద్ధించడం ఆడబిడ్డలను అన్నిరంగాల్లో ముందుకు తీసుకువచ్చిన గొప్ప మహిళా. మన రాణి అహిల్యబాయి గురించి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా మహిళా మోర్చ ఆధాక్షురాలు జోగులా శ్రీదేవి. ప్రధాన కార్యదర్శి. పిరిసింగ్ల వాణిశ్రీ రాష్ట్రకార్య వర్గ సభ్యురాలు గుర్రాల లావణ్య.జిల్లా కార్యదర్శి మాస్ రజిని లక్షెట్టిపేట మండల మహిళా ఆధాక్షురాలు తోగటి పద్మ శశిధర్. లక్షెట్టిపేట మండల ఆధాక్షులు గాగిరెడ్డి హేమంత్ రెడ్డి.బొప్పు కిషన్.గుండా ప్రభాకర్.తగరపు గంగన్న. సిరిమాండ్ల వెంకటేష్ బొప్పు మల్లేష్ బొక్కేనపెల్లి సతీష్. వైష్ణవి,రమేష్ అంకం రాజేశం.బియ్యల శ్రీకాంత్.ధనిశెట్టి సతీష్ తదితరులు పాల్గున్నారు.



# రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం అందుకున్న మహాజననేత: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**- పంగ ప్రణయ్ మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు**

**హైదరాబాద్: 28 మే (పొలిటికల్ పవర్ న్యూస్)**
**ఉపేందర్ కూరెళ్ళ :9000874242**

ప్రజా నాయకుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న కి శుభాకాంక్షలు జననేతకు దక్కిన గొప్ప గౌరవం అనేక ఆటుపోట్లు అనేక అవమానాలు 40ఏండ్ల ప్రజా జీవితం 30ఏండ్ల సామజిక న్యాయ ఉద్యమం సబ్బండ జాతుల గొంతై వినిపించిన నేత అట్టడుగు వర్గాల అండగా నిలబడ్డ అదినేత అణిచివేత నుండి ఆత్మగౌరవ పోరాటం దాకా దిక్కులన్ని వినబడేలా దేశం మొత్తం చూసేలా పోరాడిన తీరు పేదోడి గుండె చప్పుడై వికలాంగుల ఆత్మబంధువై వృద్ధుల పెద్దకొడుకై వితంతవుల అన్నై కుల మత వర్గ లింగ బేధాలు లేకుండా అన్ని వర్గాల హక్కుల కోసం పోరాటం నడిపిన యోదుడు ఊరిచివరన మొదలైన ఉద్యమ ప్రస్థానఅవమానాలకు గురైన జీవన ప్రయాణంహస్తిన రాజధాని భారతదేశ అధికార నిలయమైన రాష్ట్ర పతి భవన్ లో ఆత్మగౌరవమై నిలబడ్డది 40ఏండ్ల ప్రజా జీవితంలో పోరాడని అంశంలేదు వ్యక్తిగత అంశాల కోసం రాజ్యంతో రాజీపడ్డ దాఖలాలు లేవు.వివక్షకు గురైన సమాజం పట్ల ఆత్మగౌరవ జెండావై 30ఏండ్లుగా మాదిగ జాతీ హక్కుల కోసం ఉప కులాల జీవితాలు అభివృద్ధి కోసం అవమానాలు ఎదురైనా రాజ్యం అణిచివేసే కుట్రలు చేసిన కుట్రలు పసిగట్టి పోరాడిన తీరు అవమానాలు అధిగమించి ఆత్మగౌరవ జెండావై నిలబడ్డ పేరు మంద కృష్ణ మాదిగ గుండెజబ్బు పిల్లలకు ఉచిత ఆపరేషన్ అందేలా అన్ని వర్గాల పేదలకు ఉచిత వైద్యం చేసేలా ఆరోగ్యశ్రీ సాధించిన ప్రదాత వివక్షకు చీత్కారానికి సమాజ హేళనకు నిర్లక్ష్యానికి గురైన వికలాంగుల సమాజం కోసం వారి హక్కులు కోసం పోరాటం నడిపి సమాజంలో వారికి ఆత్మగౌరవం సాధించి పెట్టిన వికలాంగుల ఆత్మబంధువు మంద కృష్ణ మాదిగ పేదోడి ఆకలి అనాధగా మారొద్దని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదవాడికి 6 కిలోల బియ్యం అందాలని ఆకలి కేకల పోరుయాత్ర నడిపిన



పేదల పేగుబంధం మంద కృష్ణ మాదిగ,మాదిగల కురుక్షేత్రంతో రాజ్యం కుట్రలు తిప్పికొట్టినవ్ యుద్ధభేరితో న్యాయం కోసం చేసే యుద్ధం ఎలాఉంటదో చూపినావు తెలంగాణ రాష్ట్రం కోసం యు.టీ అంటే యుద్ధమే అని తెలంగాణ అస్తిత్వ పోరాటం చేసినావు.స్వరాష్ట్ర సాధన కోసం సమిధలైన తెలంగాణ అమరవీరుల తల్లుల కడుపు గోస చూసి వారి కుటుంబాలకు న్యాయం కోసం లడాయి నడిపినావు.దళిత గిరిజన హక్కులు హరిస్తూ చేయబోయే అట్రాసిటీ రద్దుకాకుండా సింహ గర్జన చేసినావు. సామజిక న్యాయమైన ఎస్సీ వర్గీకరణ సాధన కోసం—జాతినీ అంత కూడగట్టి ధర్మయుద్ధం చేసినావుధర్మాన్ని గెలిపించినావు. మారుమూల పల్లెలను మొదలుకొని హస్తిన కేంద్రం దాకా సబ్బండ జాతులను కూడగట్టి సామజిక అంశాల మీద పోరాటం నడిపిన ఉద్యమ తీరు ఆదర్శం.ఈ నేల మీద ఒకేపిలుపుతో లక్షల మందిని కూడగట్ట గల గొప్ప నాయకుడు మంద కృష్ణ మాదిగ పేరుకే ఎమ్మార్పీఎస్ కుల సంఘం సమాజంలో పీడనకు గురైన అన్ని వర్గాల కోసం నిలబడ్డ గొప్ప మానవతా సంఘం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గొప్ప మానవతా వాది మహాజన నేత మంద కృష్ణ మాదిగ దళితులకు రిజర్వేషన్లు పోరాడి సాధించిపెట్టి వారి మనుగడ నిలబెట్టిన గొప్ప నాయకుడు భారతరత్న బాబాసాహేబ్ అంబేద్కర్ సాధించి పెట్టిన రిజర్వేషన్లు దళిత జాతీ 59 ఉపకులాలకు జనాభా దామాషా ప్రకారం అందేలా పోరాడి సాధించిన మహాజన నాయకుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ. మీ నాయకత్వంలో మేము పనిచెయ్యడం మాకు దక్కిన విలువైన అవకాశం పూలే స్ఫూర్తితో అంబేద్కర్



ఆశయాలతో జగ్జీవన్ రామ్ ఆలోచన విధానంతో మీరు నడిపిన పోరాటం అసాధారమైనది కృష్ణ అన్న నీవే మా ఆదర్శం నీ పోరాటమే మాకు నిదర్శనం మీతోనే మా నిరంతర ప్రయాణం.ప్రజల కోసం మీరు చేసిన పోరాటం గుర్తించి సామజిక న్యాయం కోసం నిస్వార్ధంగా మీరు నడిపిన ఉద్యమాన్ని గుర్తించి మీ త్యాగాన్ని గుర్తించి భారతదేశ ప్రభుత్వం అత్యున్నత గౌరవ పురస్కారమైన పద్మశ్రీ గౌరవ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము గారి చేతుల మీదుగా పురస్కారం అందుకున్న మహాజన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కీ మేడ్చల్ జిల్లా మాదిగ ప్రజల తరపున కమిటీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# బిజెపి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి

- రాజకీయ వర్గాల్లో వీరి కలయిక పై ఆసక్తికర చర్చ?

**పొలిటికల్ పవర్ కడప జిల్లా బ్యూరో మే 28 న్యూస్ :**

హైదరాబాదులో బిజెపి కేంద్ర మంత్రిని కలవడం ఇది దేనికి సంకేతం గోవిందా?

హైదరాబాదులో బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలవడంలోని అంతరార్థం ఏమిటి గోవిందా? మీరు మాత్రం ఇటీవల జరిగిన కాశినాయన ఆశ్రమం కట్టడాలు కూల్చివేయడంపై మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ఫారెస్ట్ క్లియరెన్స్ ఇచ్చి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.అంతవరకు బాగానే ఉంది.గత25 సంవత్సరాల మీ రాజకీయ జీవితంలో ఏనాడైనా కాశినాయన ఆశ్రమాన్ని పట్టించుకున్న పాపాన పోయారా? అది కూడా మీ సొంత పంచాయతీ లో ఉంది. కానీ మీరు ఏ రోజు ఆశ్రమం వైపు కన్నెత్తి కూడా చూడకపోగా ఈరోజు ఉన్నఫలంగా కాశినాయన ఆశ్రమం ఎందుకు గుర్తుకు వచ్చిందో? మీ అంతరార్థానికే తెలియాలి...

**ఎవరికి రాజకీయంగా సంకేతాలు పంపదానికి ఇలా చేశారు....?**

ఇటీవల కాలంలో వైసీపీ అధిష్టాన వర్గం నుంచి మీకు రెండు మూడు దఫాలుగా పిలుపు వచ్చిన తప్పించుకు తిరుగుతున్న నట్లు తెలిసింది... అధిష్టానం వర్గం మీకు ఒకసారి ఎమ్మెల్యేగా 'రెండు మార్లు ఎమ్మెల్సీగా' మీ కుమారునికి రాష్ట్ర విద్యార్థి విభాగంలో అవకాశం కల్పించారు. అది కూడా మీకు 70 సంవత్సరాలకు పైగా వయసు మీద పడింది... అందున ఆరోగ్యం కూడా అంతంత మాత్రమే సహకరిస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ తమ్మునితో ఎలా సర్దుకుపోయారో? అలాగే విశ్వనాథరెడ్డి తో కూడా సర్దుకుపోవాలని వైసిపి అధిష్టాన వర్గం..ఓ రాయబారం పంపి నట్లు తెలిసింది.. దానికి మీరు

సశే మీర?అన్నట్లు తెలిసింది... మీరు.... తనను కాదని విశ్వనాథరెడ్డికి బద్వేల్ తాలూకా ఇన్చార్జి ఇస్తే తాను బిజెపిలోకి పోవడానికి అయినా సిద్ధమని కిషన్ రెడ్డితో కలిసి వైసిపి అధిష్టాన వర్గానికి ఓ మెసేజ్ పంపారని తెలిసింది .పైకి మాత్రం కాశినాయన ఆశ్రమాన్ని ఉద్ధరించడానికనీ చెబుతున్న మీరు ఆశ్రమానికి సంబంధించిన పెద్దలను గాని. మీ గ్రామానికి చెందిన పెద్దలను కానీ. మండలానికి చెందిన పెద్దలను కానీ .ఎవరినైనా వెంటబెట్టుకొని వెళ్లి మంత్రిని కలిసారా? కాశినాయన కోసమే వెళ్లాను అని చెబుతున్నప్పటికీ మీ సొంత స్వకార్యాలు వరగబెట్టుకోవడానికి కిషన్ రెడ్డి తో తో కలిసి లోపాయి కారిగా మాట్లాడుకొని వైసీపీ అధిష్టానం వర్గం తనను కాదంటే బిజెపిలోకి వెళ్లేందుకు అన్ని విధాల రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది?



కానీ ఈ విషయం పూర్తిగా ప్రజలకు తెలియక అబ్బో మన ఎమ్మెల్సీ గారు కూడా కాశినాయన ఆశ్రమం కోసం కష్టపడుతున్నారు .అనే మెసేజ్ ని ప్రజల్లోకి పంపి మీ స్వకారాన్ని మాత్రం యదేచ్చగా నిలబెట్టుకుంటున్నారు.

ఏది ఏమైనా గోవిందరెడ్డి లాంటి నాయకున్ని బిజెపి అధిష్టాన వర్గం ఆ పార్టీలోకి ఆహ్వానించడం ఆ పార్టీకి శుభ పరిణామమే! బద్వేల్ నియోజకవర్గం లో బిజెపికి బలమైన నాయకుడు లేక రెండు దఫాలుగా ఎమ్మెల్యే అభ్యర్థులను పోటీ చేయించిన ఆ పార్టీ గెలవలేకపోయింది. గోవిందరెడ్డి లాంటి బలమైన వ్యక్తిని ఆ పార్టీలోకి తీసుకుంటే పార్టీ బలోపేతం తో పాటు బద్వేల్ నియోజకవర్గం లో పార్టీకి మంచి నాయకుడు దొరికినట్లు అవుతుంది.

# లక్షట్ పేట్ సీఐగా రమణమూర్తి


**పొలిటికల్ పవర్ న్యూస్ నైన్ టీవీ తెలంగాణ స్టేట్ బ్యూరో సతీష్**
**8: బుధవారం పొలిటికల్ పవర్**



మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట్ నూతన సిఐగా రమణమూర్తి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రమణ మూర్తి గతంలో జగిత్యాల ధర్మపురిలో విధులు నిర్వహించగా లక్షట్ పేట్ లో పనిచేస్తున్న అల్లం నరేందర్ వరంగల్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కుర్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.

# మహానాడు సందర్బంగా టిడిపి జిల్లా కార్యదర్శి & రంగసముద్రం ఇంచార్జి రక్త దానం

**పొలిటికల్ పవర్ పోరుమామిళ్ల మండలం రిపోర్టర్ మే 28 న్యూస్ :**



ఎన్టీఆర్ ట్రస్ట్ ఆద్వర్యములో జరిగిన రక్తదాన శిబిరంలో కడప జిల్లా టీడీపీ కార్యదర్శి & రంగసముద్రం ఇంచార్జి టి.సుబ్బారావు రక్తదానం చేసారు. రక్త దాన అనంతరం ఆయన మాట్లాడుతూ మహానాడు 2వ రోజు సందర్బంగా రక్త దానం చేయడం సంతోషంగా ఉందన్నారు.అన్నీ దానాలలో రక్తదానం ప్రత్యేకమైనదని,అందరూ రక్తదానం చేస్తే మరి కొన్ని ప్రాణాలను రక్షించినవారము అ వుతామని,రక్తదానం చేయటం వలన మన శరీరంలో కూడా కొత్త రక్తం ఉత్పత్తి అగుటకు అవకాశం అని డాక్టర్లు సహితం చెప్తున్నారని, రక్త దానము చేయుటకు అందరు ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో రంగసముద్రం చెరువు నీటి సంఘం అధ్యక్షులు చెంద్రాయుడు , టీడీపీ నాయకుడు పెట్లు రామయ్య , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణమ్మని పరామర్శించిన ఎమ్మెల్సీ డీసీ,గోవిందరెడ్డి

**కడప పొలిటికల్ పవర్ బ్యూరో మే 28 న్యూస్:-** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్మహిళానాయకురాలు, మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మహిళా ఆర్థిక సహకార సమితి చైర్ పర్సన్ శ్రీమతి కృష్ణమ్మ, ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ అపోలో హాస్పిటల్లో చికిత్స పొందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమె కోలుకొని ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, కృష్ణమ్మ ఇంటికి వ్యక్తిగతంగా వెళ్లి ఆమెను పరామర్శించారు.ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కుటుంబ సభ్యులతో సానుకూలంగా మాట్లాడి ధైర్యం చెప్పారు. శ్రీమతి కృష్ణమ్మ త్వరగా పూర్తిగాకోలుకోవాలని ఆయనఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ పంచాయతీ రాజ్యప్రభుత్వసలహాదారులు నాగార్జున్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, వైస్ ఎంపీపీ సి. భాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, కాశి నాయన మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, మాజీ జెడ్పిటిసి శారదమ్మ, వార్డు మెంబర్ హుస్సేన్ పీరా, సుబ్బారావు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్ (మనీ), యూత్ లీడర్ చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, జిల్లా



విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి, పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు,

# ఏపీ పథకాలకు బ్రాండ్ అంబాసిడర్గా జూ.ఎన్టీఆర్?



**కడప పొలిటికల్ పవర్ బ్యూరో మే 28 న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్:కూటమి ప్రభుత్వ పథకాలకు జూనియర్ ఎన్టీఆర్ బ్రాండ్ అంబాసిడర్గా వ్యవహరించనున్నారా? అంటే అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. కొన్ని రోజులుగా ఏ అవకాశం వచ్చినా చంద్రబాబు, లోకేశ్, తారక్ పరస్పరం అభినందనలు చెప్పుకుంటున్నారు. భవిష్యత్ రాజకీయ సమీకరణాల్లోనూ తారక్ అవసరమని టీడీపీ అంచనా వేస్తోంది. ఈ క్రమంలోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను తారక్ ప్రమోట్ చేయనున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# ప్రొద్దుటూరు మాజీ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి సవాల్

**ప్రొద్దుటూరు పొలిటికల్ పవర్ మే 28న్యూస్:-** రాచమల్లుశివప్రసాద్ రెడ్డి వైసీపీజెండాలుతెలుగుదేశం పార్టీ నాయకుల ఇళ్లకు , కార్యకర్తల ఇళ్లకు కడతానని చెప్పిన విషయంపై సవాల్ తెలుగుదేశం పార్టీ జెండా నేను ఒక్కడినే వచ్చి మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇంటి గేటుకు కడతా.సమయంతేదీరాచమల్లే నిర్ణయించాలి.ఎక్కడైనాసభలుసమావేశాలు ఏ పార్టీ అయినా జరిగితే ఆ పార్టీ జెండాలు తోరణాలు చాలా ప్రాంతాల్లో కట్టడం ఆనవాయితీ.మహానాడు సందర్భంగా కడపలోఅన్నిప్రాంతాల్లోతోరణాలుకట్టారు .నీకు ఒక తోక పదవి ఇచ్చారని , అవాకులు చవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదు.నీ మాదిరిగాపోలీసులను ,రౌడీషీటర్లను అడ్డుపెట్టుకొని , అర్ధరాత్రి , అపరాత్రి ఇళ్లపైకి వచ్చి దాడులు చేసే సంస్కృతి మాది కాదు.పట్ట పగలు గాంధీ పార్క్ వద్ద నుంచి ఒక్కడినే తెలుగుదేశం పార్టీ జెండాను సంకలో పెట్టుకుని మీ ఇంటి గేటుక కడతా.మా లోకేష్ బాబుయువగలంపాదయాత్రసమయంలో కక్షపూరితంగా ఊరంతా ఫ్లెక్సీలు కట్టింది నువ్వు కాదా రాచమల్లు.అధికారంలో ఉన్నప్పుడే మా చిటికెన వేలు వెంట్రుక పీకలేకపోయావు... ఇప్పుడు అధికారంలో ఉన్నది మా పార్టీ... అలా అని మేము చట్టాన్ని ఉల్లంఘించే పనిచేయం.ప్రొద్దుటూరులో నేనుండగా తెలుగుదేశం పార్టీ నాయకుల కు కానీ , కార్యకర్తల ఇళ్లకు కానీ వైసీపీ జెండా కట్టనీయన్ రాచమల్లు అని హెచ్చరించారు.నేను బ్రతికుండగా తెలుగుదేశం పార్టీ జెండానుప్రొద్దుటూరులో ఎగరనీయనని ప్రజల్పాలు




పలికిన రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇప్పుడు ఏం సమాధానం చెబుతాడు...

# విజయదుర్గాదేవి సన్నిధిలో భీమిలి ఎమ్మెల్యే

**కడప పొలిటికల్ పవర్ బ్యూరో మే28 న్యూస్:** కడప నగరంలోని శ్రీ విజయదుర్గాదేవి అమ్మవారినిదర్శించుకున్న భీమిలి నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు శ్రీగంటాశ్రీనివానరావు, మరియువారికుమారుడు నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్, సినీనటుడు శ్రీ గంటా రవితేజ.ఆలయ మర్యాదలతో ఘాన స్వాగతం పలికి అమ్మవారి పట్టు వస్త్రాలతో ఘనంగా గంటా శ్రీనివాసరావుని మరియుగంటా,రవితేజని సన్మానించిన ఆలయనిర్వాహకులు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ సుధా దుర్గాప్రసాద్, మరియు ఆలయవ్యవస్థాపకులుశ్రీసుధామల్లికార్జున రావు.శ్రీశ్రీశ్రీ విజయదుర్గాదేవి దేవస్థానం కడప



# సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల్లో, కళాశాలలో తాత్కాలిక ఉపాధ్యాయులను, అధ్యాపకులను పాతవారిని కొనసాగించాలి - టీఎస్ యుటిఎఫ్

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.మే,29:** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న ఉపాధ్యాయులు అధ్యాపకులకు ప్రతి ఏట సమస్యనే ఎదురవుతుంది.. గురుకులాలలో విధులు నిర్వహించే తాత్కాలిక ఉపాధ్యాయులు రెగ్యులర్ ఉపాధ్యాయులు, అధ్యాపకులతో పాటు అన్ని రకాల డ్యూటీలు బాధ్యతాయుతంగా పనిచేస్తూ మంచి ఫలితాలను సాధిస్తూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో చాలా కృషి చేస్తున్నారు.. దాదాపు 18 సంవత్సరాల నుండి పాఠశాలల్లో తాత్కాలిక పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు వేతనం తక్కువ.. ఇబ్బందికర పరిస్థితులు అయినప్పటికీ కూడా విద్యార్థులకు విద్యను అందించడంలో ఏమాత్రం తీసిపోలేదు.. గతంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించినప్పటికీ పాతవారిని కొనసాగించేలా సొసైటీ సెక్రటరీలు చర్యలు చేపట్టారు కానీ ఈ సంవత్సరం దానికి భిన్నంగా జోనల్ వ్యవస్థను తెరపై తీసుకురావడంతో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల అధ్యాపకుల పరిస్థితి గందరగోళంగా మారింది.. ఆందోళనకు గురి అవుతున్నారు. గురుకులంలో ఎలాంటి భద్రత లేకుండా ఇప్పటికీ విధులు నిర్వహిస్తూ నేడు డెమోల పేరుతో.. గందరగోళానికి గురై ఆందోళన చెందుతున్న పరిస్థితిని అధికారులు గమనించాలని తాత్కాలిక ఉపాధ్యాయులను అందరిని రెన్యువల్ చేస్తూ పాతవారిని అందరినీ కొనసాగించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైద్య శాంతి కుమారి, కాంపల్లి ఉశన్న డిమాండ్ చేశారు.

# ఏపీకి గుడ్న్యూస్.. మరో కీలక రహదారి ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం



**కడప పొలిటికల్ పవర్ బ్యూరోమే28న్యూస్:** న్యూ ఢిల్లీ :కేంద్ర కేబినెట్ ఏపీలో మరో కీలక రహదారి ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. బద్వేలు-నెల్లూరు నాలుగు లైన్ల హైవే అభివృద్ధికి ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టు **NH**-67లో బద్వేలు-గోపవరం గ్రామం నుంచి **NH**-16లోని గురువిందపూడి వరకు నిర్మించబడుతుంది. ప్రాజెక్టును **Design-Build-Finance-Operate-Transfer (DBFOT )** మోడల్లో అభివృద్ధి చేయనున్నారు. ఇది రవాణా సౌలభ్యాన్ని మెరుగుపర్చడమే కాకుండా ప్రాంతీయ అభివృద్ధికి దిక్సూచి కానుంది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**పొలిటికల్ పవర్ పోరుమామిళ్ల మండలం రిపోర్టర్ మే 28 న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యూల్ డేవిడ్ రాజ్ సూచనతో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రుల ఆత్మగౌరవ పతాకం, మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది రవిచంద్ర, జాకిర్,రమణ, మోహన్ కుమార్, దివ్య, నవీన్ మరియు విధ్యార్థులు పాల్గొని యన్టీఆర్ చిత్రపటానికి పూలు సమర్పించి వారు తెలుగు జాతికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

# కీర్తిశేషులు నందమూరి తారక రామారావు కి భారతరత్న బిరుదుని వెంటనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలి

**- కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ,ఎన్టీఆర్ అభిమాన సంఘ అధ్యక్షులు మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్**



**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, మే 28:** కీర్తిశేషులు నందమూరి తారక రామారావు కి భారతరత్న బిరుదుని వెంటనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేస్తూ ,అలాగే తెలుగుదేశం జెండా ఎగరవేసి, కేక్ కట్ చేస్తూ, ఆయన మాట్లాడుతూ రామారావు గారు ఒక వ్యక్తి కాదు ఒక శక్తి అని, కేవలం పార్టీ స్థాపించి 9 నెలల వ్యవధిలోనే అధికారం చేపట్టి చరిత్ర సృష్టించిన మహానుభావుడు అని, ఇటు సినిమా చలన చరిత్రలో ఎన్నో పాత్రలు పోషించి ముఖ్యంగా కృష్ణుడు, దుర్యోధనుడు ,రాముడు, పాత్రలకు జీవం పోసిన ఎన్టీఆర్ అని అలాగే ప్రపంచంలో చరిత్ర సృష్టించి, రెండు రూపాయలకే కిలో బియ్యం, జనత వస్త్రాలు, పక్కా గృహ నిర్మాణ పథకం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ,మండలిక వ్యవస్థ, దళితులకు మహిళలకు రాజకీయంలో రిజర్వేషన్ కల్పించి, తెలుగు గంగ పథకం, ఇలాంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో చేపట్టి అలాగే కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టి ఒక చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్ గారికి కేంద్రం వెంటనే భారతరత్న బిరుదును ప్రకటించాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కటకం మహదేవ్, ఎండి రఫీ దిన్, బాలే మారుతి, ఏనుగందుల శ్రీనివాస్, పాతర్ల విజయకుమార్, అంజయ్య, ఎండి ఆసిఫ్, సుల్తాన్, మచ్చ లక్ష్మీపతి, తెడ్డు రాజం, రాజ గంగారాం ,రమేష్, తెలుగు మహిళలు కే దివ్య, జ్యోతి ,పద్మ, మాలశ్రీ, శాంత, అంజలి ,విజయ, కళ్యాణి, సోని ,రాణి ,పద్మ ,రాజమణి, చంద్రకళ ,లీల ,రాధా తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్

**- ఆర్.పెద్ద శ్రీనివాస్ రెడ్డి టీడీపీ పార్టీ సీనియర్ మండల నాయకులు**



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం, వెలటూరు గ్రామంలో, తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీకగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు నిలిచారని పెద్దమందడీ మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్.పెద్ద శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రపంచంలో తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. కలియుగ వెంకటేశ్వరుడు ఎన్టీఆర్. రక్త సంబంధం లేకపోయిన బ్రదర్ (తమ్ముడు) అనే భావంతో అందరి పెద్దన్న ఎన్టీఆర్ అని అన్నారు. ప్రతి తెలుగు ఇంటి ఆడపడుచుల అందరికీ అనురాగం ఇచ్చే అన్నయ్య ఎన్టీఆరే అని గర్వంగా చెప్పుకుంటున్నామని వారు అన్నారు. అందరికీ అభిమాన కథానాయకుడు. క్రమ శిక్షణలో, సమయపాలనలో చండ శాసనుడు ఎన్టీఆర్ అని అన్నారు. సినీ రంగంలో ఎన్నో పాత్రలు పోషించి విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా రెండు రూపాయల కిలో బియ్యం పంపిణీ ప్రవేశ పెట్టి పేదల మనసు ఆకట్టుకున్న గొప్ప వ్యక్తి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.పెద్ద శ్రీనివాస్ రెడ్డి, ముస్టి శ్రీనివాసులు, డి.అశోక్ (చిట్టి), శ్రీనివాసులు, కావలి వెంకటయ్య, అంజనేయులు, మెరుగు శ్రీను, రంజిత్ గౌడ్, శ్రీను, షేరీ యాదయ్య, కృష్ణయ్య, నాగన్న, వెంకట్ రాములు, సతీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పదును పెట్టేందుకే మోడల్ డీఎస్సీ

**-యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్**



**కడప పొలిటికల్ పవర్ బ్యూరో మే 28 న్యూస్:-** డీఎస్సీ అభ్యర్థులకు పరీక్షల పట్ల అవగాహన కల్పించడంతోపాటు, పరీక్షల పట్ల ఉండే భయాన్ని పోగొట్టేందుకు మోడల్ డీఎస్సీ ఎంతగానో ఉపయోగపడుతుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలోబుధవారం బద్వేలులోని గౌతమ్జూనియర్కళాశాలలో నిర్వహించిన మోడల్ డీఎస్సీ పరీక్ష కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో డీఎస్సీ పరీక్షలు జరగనున్న సందర్భంలో డీఎస్సీ పరీక్షల పట్ల అవగాహన కల్పించేందుకు, డీఎస్సీ అభ్యర్థులకు ఒత్తిడినితగ్గించేందుకు డివైఎఫ్ఐ మోడల్ పరీక్షలనునిర్వహించడంఅభినందనీయమన్నారు. ఈ పరీక్షలు డిఎస్సి అభ్యర్థుల మెదడుకు మరింత పదును పెట్టివారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపయోగపడతాయన్నారు. ఇలాంటి మోడల్ పరీక్షలలో పాల్గొనడం ద్వారా డీఎస్సీ పరీక్షల పట్ల సంపూర్ణమైన అవగాహనను పెంపొందించు కోవచ్చన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని చక్కగా సద్వినియోగపరచుకోవడంతో పాటు, పరీక్షల వరకు ఉన్న సమయాన్ని వృథాపరచకుండా ప్రణాళిక బద్ధంగా చదవాలన్నారు. డీఎస్సీ పోటీలో నెగ్గి ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించిన తర్వాత ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకునేందుకు, పేదలకు నాణ్యమైన విద్యనుఅందించేందుకు కృషిచేయాలన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్ర మాట్లాడుతూ డివైఎఫ్ఐ గతంలో కూడా పలు పోటీ పరీక్షల సందర్భంగా ఇలాంటి మోడల్ పరీక్షలను నిర్వహించిందని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ, అధ్యాపకుడు, ఎన్నో పోటీ పరీక్షలకు మెటీరియల్ రూపొందించిన డాక్టర్.కె.ఎస్.లక్ష్మణరావుచే తయారు చేయించిన ప్రశ్న పత్రాన్ని మోడల్ పరీక్ష గాని నిర్వహించడం అభినందనీయమన్నారు.అభ్యర్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రణాళికాబద్ధంగా చదివితే లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చన్నారు.డివైఎఫ్ఐ యువజన సంఘం నిరుద్యోగ సమస్యలుపరిష్కారానికి పోరాటాలే కాకుండా ఇలాంటి మోడల్ టెస్టులు నిర్వహించి నిరుద్యోగయువకులను ప్రోత్సహించడం మంచిపరిణామ న్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్.కె.ఆదిల్ పట్టణ, ఉపాధ్యక్షులు ఎస్.ప్రవీణ్ కుమార్, సి.సుధాకర్ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వైతాళికుడు సురవరం

**- పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు**




**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:** తెలంగాణ గర్వించదగ్గ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక రేడియంట్ హై స్కూల్ లో సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో సురవరం 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ నిజాం పాలనను ధిక్కరిస్తూ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవం కోసం తన ధన మాన ప్రాణాలను ఫణంగా పెట్టిన మహనీయుడు సురవరం ప్రతాపరెడ్డి అని కొనియాడారు. తెలంగాణ ప్రాంత విముక్తి కోసం ఆనాటి ప్రజలను చైతన్య పరచడానికి గోల్కొండ పత్రికను స్థాపించి నిజాం రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని అందులో ధైర్యంగా ప్రచురించారని తెలిపారు.సంస్కృతాంధ్ర ఉర్దూ భాషలలో మంచి ప్రవేశమున్న సురవరం ఆంధ్రుల సాంఘిక చరిత్ర, గోల్కొండ కవుల సంచిక,హైందవ ధర్మవీరులు,హిందువుల పండుగలు మున్నగు రచనలు చేశారని గుర్తుచేశారు.న్యాయవాద వృత్తితో పాటు వనపర్తి మొట్టమొదటి ఎంఎల్ ఎ గా సురవరం సేవలు మరువరానివని శంకర్ గౌడ్ వివరించారు. ఈనాటి కార్యక్రమంలో సాహితీవేత్తలు కందూరు నారాయణ రెడ్డి జనజ్వాల బైరోజు చంద్ర శేఖర్ గంధం నాగరాజు డి.రాములు మద్దిలేటి రమేష్ గోపి కృష్ణవేణి నికిత నుశ్రత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కులతో అడుగడుగునా కుమ్మక్కైన రిమ్స్ సిఐ, ఎస్సైల ను సస్పెండ్ చేయాలి

**- నిందితులపై నాన్ బెయిలబుల్ సెక్షన్ ల కేసు నమోదు చేయాలి.**
**- ఇంటి కూల్చివేత కేసు విచారణ అధికారిగా డి.ఎస్.పి చేపట్టాలి.**
**- సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ**




**కడప పొలిటికల్ పవర్ బ్యూరోమే28 న్యూస్:-**శివానందపురంలో భూమన పిచ్చమ్మ ఇంట్లోకి చొరబడి వారి పై దాడి చేసి బంగారు, నగదు తో పాటు అన్ని రకాల డాక్యుమెంట్స్, సామాన్లు లూటీ చేసి 10 లక్షలకు పైబడి విలువ చేసే ఇంటిని కూల్చివేసినఘటనలో నామమాత్రపు బెయిలబుల్ సెక్షన్ లతో కేసు నమోదు చేసి కాల్ మనీ దందాతో మరో మారు మిలాఖత్ అయిన రిమ్స్ పోలీస్ స్టేషన్ సీఐ సీతారామి రెడ్డి, ఎస్ఐ సుభాష్ చంద్రబోస్ పై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ డిమాండ్ చేశారు.

బుధవారం సిపిఐ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకట శివ మాట్లాడుతూ శివానందపురంలో మే 18వ తేదీన దళిత వృద్ధురాలు భూమన పిచ్చమ్మను, ఆమె కుమార్తె పోలియో వికలాంగురాలు వెంకట సుబ్బమ్మ పై బాల గురవయ్యతో పాటు మరో పదిమంది దాడి చేసి ఇంటి నుండి ఈడ్చివేసి, పత్రాలు, బంగారు ఆభరణాలు, డబ్బు మరియు సామాన్లను దోచుకుని 10 లక్షలరూపాయలు పైబడి విలువచేసి ఇంటిని ఆక్రమించి తదనంతరం మే 21వ తేదీన జెసిబి తో ఇంటిని కూల్చిన అమానుషమైన ఘటన దళితుల పట్ల నెలకొన్న వివక్షను, అధికార యంత్రాంగం అజాగ్రత్తను స్పష్టంగా ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కేసులో విచారణ అధికారిగా నిందితులతో కుమ్మక్కైన ఎస్సై సుభాష్ చంద్రబోస్ ఉన్న నేపథ్యంలో వారిని తప్పించి డీఎస్పీ స్థాయి అధికారి చే విచారణ చేపట్టాలన్నారు. ఈ కేసులో బి.ఎన్.ఎస్ సెక్షన్లు309,317, 318,75,73,302, 356,131,304 తదితర కఠిన సెక్షన్లను చేర్చి నిందితులందరినీ రిమాండ్ జైలుకు పంపాలన్నారు.

కాల్ మనీ మరియు ఫోర్జరీ ముఠా 2019లో చేసిన ఫోర్జరీ విక్రయ డాక్యుమెంట్ల ఆధారంగా రిమ్స్ సిఐ ఎస్ఐల అండతో చేసిన దౌర్జన్యకాండ పట్ల చట్టం, పోలీస్ వ్యవస్థపై నిందలు పడేలాచేస్తోందన్నారు.ఇంట్లో దోపిడీ జరిగినప్పుడే పోలీసులు స్పందించి ఉంటే పిచ్చమ్మ ఇంటి కూల్చివేత జరిగేది కాదన్నారు. అడుగడుగునా నిందితులతో కుమ్మక్కైన రిమ్స్ సిఐ,ఎస్ఐల పై జిల్లా ఎస్పీ విచారించి, వారిని సస్పెండ్ చేయాలన్నారు. దళిత వృద్దురాలు సమస్య పట్ల నిర్లక్ష్యంగావ్యవహరించి నిందితులతో పరోక్షంగా, ప్రత్యక్షంగా కుమ్మక్కైఇంటికూల్చివేతకు కారకులైన రిమ్స్ సిఐ,ఎస్ఐల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు ను సైతం నమోదు చేయాలన్నారు. అక్రమార్కులందరికీ కఠిన శిక్షలు పడేంతవరకు, పిచ్చమ్మకు న్యాయం జరిగేంతవరకు పోరాటంచేస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఐనాయకులుపగడపూల మల్లికార్జున, ఆవుల నారాయణ పాల్గొన్నారు,

# బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసికి ఆక్సిడెంట్ కావడంతో వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన మాజీ మంత్రి

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో :**
వనపర్తి మండలం, కడుకుంట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసి రాంచందయ్య యాదవ్ కు గత కొద్ది రోజుల క్రితం ఆక్సిడెంట్ కావడం జరిగింది. ఇట్టి సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి మనో ధైర్యం ఇచ్చారు. మరియు అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ మనీష్ మాతృమూర్తి కీ"శే " వాకిటి రాములమ్మ, అలాగే బిఆర్ఎస్ కార్యకర్త హరినారాయణ తండ్రి కీ" శే" చిలుక రాములు చిత్ర పటాలకు నివాళులు అర్పించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి కుటంబసభ్యులకు ప్రగాఢ





సానుభూతి తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాణిక్యం సీనియర్ నాయకులు శివన్న సుధాకర్ ఆచారి హరిత బాలకృష్ణ సువర్ణ శ్రీనివాసులు, చిలుక సత్యం సాగర్, గ్రామ అధ్యక్షులు చిలుక వెంకట్ సాగర్, సింగిల్ విండో డైరెక్టర్ చిన్నారెడ్డి, గుండెల తిరుపతయ్య యాదవ్, మహేష్ గౌడ్, గోవిందరాజ్, లక్ష్మి కాంత్ రెడ్డి అశోక్ గౌడు హరీష్ సాగర్ చింతకాయల బాలరాజు, బాలరాజు యాదవ్, తోక తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రంగువారిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ

**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సున్నం శ్రీనివాసరావు మే,28:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ఆకినేపల్లి పంచాయతీ రంగువారిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.ఇళ్ల పత్రాలు అందుకున్న వారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె



ఆదినారాయణకి పేదవాడి ఇంటి కల నెరవేర్చినందుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సురేష్,గ్రామ శాఖ అధ్యక్షులు కొనకళ్ల భద్ర రావు,దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు,రేగళ్ల భూషణం పెనుబల్లి సురేష్,దానపు శివతదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి,డాక్టర్ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా వారి విగ్రహానికి నివాళులర్పించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

**పొలిటికల్ పవర్ న్యూస్ అనపర్తి నియోజకవర్గ ప్రతినిధి మే28:**
తూర్పుగోదావరిజిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బిక్కవోలులో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి నివాళులు ఆర్పించారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహానుభావుడుని,తెలుగు చలనచిత్ర పరిశ్రమకు వన్నె తెచ్చినది రామారావు మాత్రమే అని,అంతేకాకుండా ఢీల్లీలో తెలుగువారి ఆత్మభిమాన్ని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి మాత్రమే కాకుండా ప్రజలుకు అన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలుకు సుపరిపాలన అందించిన గొప్ప ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని,అలాంటి గొప్ప వ్యక్తి జయంతి వేడుకలు జరుపుకుని ఆయన గురించి భావితరాలుకు తెలియచెప్పవలసిన అవసరం మనందరి పైన ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల బిక్కవోలు గ్రామ టిడిపి



నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చింతూరులో ఘనంగా యుగపురుషుడు ఎన్టీఆర్ 102వ జయంతి



**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా మే,28: అల్లూరి సీతారామరాజు జిల్లా:**
చింతూరు మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో యుగపురుషుడు తెలుగువాడి ఖ్యాతి ప్రపంచ స్థాయికి తెలియజేసిన వ్యక్తి అనేక సంక్షేమ పథకాలు సంస్కరణలు తీసుకువచ్చిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 వ జయంతిని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఇళ్ల చిన్నారెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీలో ఉద్యోగాలు ఆదివాసులకే ఉండాలని సంస్కరణ తీసుకువచ్చిన వ్యక్తి శ్రీ నందమూరి తారక రామారావు గారిని అలాగే పివిటిసిలకు అంథోదయ కార్డుల ద్వారా ప్రతి కుటుంబానికి 35 కేజీల బియ్యం, పేద పిల్లల చదువుకోవడానికి రెసిడెన్సి స్కూల్ అలానే పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను తీసుకొచ్చిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఓబుల్నేని రామారావు చౌదరి మరో మాజీ అధ్యక్షులు జాంగిర్ సీనియర్ నాయకులు పొదిలి రామారావు కట్టాశంకర్ ముత్యాల శ్రీరామ్ యూత్ అధ్యక్షులు గడ్డం సురేష్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు క్లస్టర్ ఇంచార్జ్ ఓబులేని నరసింహారావు ఆసిఫ్ తుర్ర ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముంపుకు గురవుతున్న ఇల్లు రీ సర్వే చేయాలని పీసా గ్రామ సభ తీర్మానం

**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా మే,28:**
అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం పంద్రాజుపల్లి గ్రామ పీసా గ్రామసభలో,పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు వలన ముంపుకు గురియగుచున్న. 85 కుటుంబాలకు ఇల్లు రీ సర్వే చేయమని పీసా గ్రామ సభలో తీర్మానం చేయడం జరిగింది.బొడ్డు రమేష్ పీసా కార్యదర్శి అధ్యక్షణలో కార్యక్రమం జరిగింది. పీసా గ్రామ సభలో సోడె. ముత్తయ్య పీసా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు వలన ప్రతి సంవత్సరం పంద్రాజుపల్లి గ్రామం, మునిగి తేలుతుంది. పంట నష్టం ప్రతి ఏట జరుగుతూనే ఉంది.కానీ మేము భూమిని, ఇల్లులు ముంపుకు గురి ఎగుచున్న, నిర్వాసితులు అవుతున్న రైతులకు నష్టం జరుగుతున్న పట్టించుకోవడం లేదు, మేము మా నాగరికత, మా సంస్కృతి సంప్రదాయాలు,అడవిని నమ్ముకొని స్వేచ్ఛగా బ్రతికే వాళ్లను, మా బంగారు భూములను పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు వలన మొత్తం కోల్పోతున్నాము. ప్రాజెక్టు వలన మా ఆస్తులను కోల్పోతున్నాము, అటువంటి ఆదివాసులకు. నష్టపరిహారం సరిగ్గా అందక మేము బలైపోతున్నాము గత 20 22 సంవత్సరంలో పంద్రాజుపల్లి గ్రామం పూర్తిగా మునిగి ఇల్లు నేలమట్టం అయ్యి కుప్పకూలిపోయినాయి. కానీ పంద్రాజుపల్లి గ్రామంలో 152 కుటుంబాలకు మాత్రమే అవార్డు నోటీస్ ఇచ్చారు. మిగిలిన 85 కుటుంబాలకు కూడా రీ సర్వే చేసి నష్టపరహారం, ట్రక్చర్ వాల్యుయేషన్ ఇవ్వమని పిసా గ్రామ సభలో ప్రజల ఐక్యంతో తీర్మానం చేయడం జరిగింది. అలాగే 2 వ సర్వే నెంబర్లు గల పోడు భూమిని వ్యవసాయం సాగు చేసుకుంటున్నాము. అట్టి భూమిని. కూనవరం మండల ఫారెస్ట్ అధికారులు రెండవ సర్వే నెంబర్లు గల భూమి మా సరిహద్దులలో ఉంది అని ఫారెస్ట్ అధికారులు సాగు చేయటం కుదరదని చెప్పుకొస్తున్నారు. అట్టి భూమిని మేము సాగు చేస్తూనే ఉన్నాము, కావున తమరు అధికారులతో మాట్లాడాలని చింతూరు ఐటీడీఏ పిఓ కి దరఖాస్తు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, పిసా కమిటీ మెంబర్స్,



ముచ్చిక. రాముడు, ముచ్చిక చందర్రావు, తుష్టి రమేష్, ముచ్చిక.వెంకటేష్, శ్యామల. రామిశెట్టి, శ్యామల. సూర్యం శ్యామల. లింగారావు, పండ.వీరబాబు కరక అర్జున్ వంజం పుల్లారావు, సోడె.రామకృష్ణ, గ్రామ పెద్దలు.పొడియం బజారు, ముచిక.అప్పారావు, పెట్టి సుబ్బారావు, ముచ్చిక. బొజ్జి, తుష్టి. భీమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టి వేత ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా మే,28:**
చింతూరు:అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపీఎస్, చింతూరు అడిషనల్ ఎస్పి శ్రీ పంకజ్ కుమార్ మీనా ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపారు. ఈ మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల ను అప్రమత్తం చేశారు. ఈ మేరకు చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ.దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో చింతూరు బస్ స్టేషన్ లో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానితులు ఇద్దరిని ఎస్ఐ రమేష్ పట్టుకున్నారు. చింతూరు బస్టాండ్ లో మంగళవారం రవాణా చేయడానికి



సిద్ధంగా ఉన్న గంజాయితోపాటు, ఇద్దరు అనుమానిత వ్యక్తులను చింతూరు ఎస్ఐ రమేష్ సోదా చేసి ప్రశ్నించగా సంచుల్లో ఉన్న 30 కేజీల గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద ఉన్న మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ 1,50,000 ఉంటుందని తెలిపారు. ఈ కేసులో చిత్తూరు జిల్లాకు చెందిన గుండ్ల ఘటం రవిచంద్రన్ విజయ్,కండిగ రాజశేఖర్ లను అరెస్ట్ చేశారు. చింతూరు ఎమ్మార్వో చిట్టిబాబు,వీఆర్ఓ సోడే సుబ్బారావు, సుజాత సమక్షంలో పంచనామా నిర్వహించారు. నిందితులపై యన్ డి పీసీ యాక్ట ప్రకారం కేసు నమోదు చేసి , అనంతరం నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గంజాయి కలిగి ఉండటం, ఉపయోగించటం, వ్యాపారం చేయటం, రవాణా చేయటం చట్టరీత్యా నేరమని, యువత గంజాయి జోలికి వెళ్ళవద్దని చింతూరు అడిషనల్ ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు.

# రాజకీయ పార్టీలకు అతీతంగా యువతి యువకులు ఆదివాసిల ఉద్యమంలో పాల్గొనాలి

**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా మే,28:**
అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలం రిలే నిరాహార దీక్ష ను బుధవారం ప్రాంగణంలో ముందుగా కొమరం భీమ్,బుధవారం బీర్సా ముండా ఫోటోలకు పూరదండలు వేసి అలాగే దీక్షలో పాల్గొన్న యువతీ యువకులకు పూలమాలవేసి 14వ రోజు మడివి నెహ్రూ, ఎఫ్ఎస్ఓ సున్నం వెంకటేశ్వర్లు, జల్లి నరేష్ దీక్షను ప్రారంభించారు.దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ ఆదివాసి పోరాటాలకు రాజకీయ పార్టీలు అడ్డు కాకూడదు అని తెలియజేస్తూ ఇటువంటి పోరాటాల్లో యువతి యువకులు భారీగా పాల్గొని భవిష్యత్తు తరాలకి ఉద్యమ స్ఫూర్తిని నింపుతూ మన హక్కుల సాధనకై అందరూ ఐక్యతతో ముందుకు రావాలని తెలియజేశారు. అలాగే మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ ఆదివాసి టీచర్స్ పోస్టులు మినహాయించి 100% ఉద్యోగాలను ఆదివాసి నిరుద్యోగులతో తోనే భర్తీ చేయాలి అలాగే ప్రత్యేక డిఎస్సి ని కూడా విడుదల చేయాలి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా




చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అరకులో ఆదివాసుల సాక్షిగా ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేయాలీ అని డిమాండ్ చేస్తూ 29 శాఖల్లో ఖాళీగా ఉన్న ఎస్టి బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, ఐటీడీఏ ల ద్వారా ట్రైకర్ రుణాలు నిరుద్యోగ యువతీ, యువకులకు మంజూరు చేసి ఉపాధి కల్పించాలని మొదలైన సమస్యల పరిష్కార కోసం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ పిలుపుమేరకు చట్టి గ్రామ యువతి,యువకులు, రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. దీక్షా కార్యక్రమంలోడివిజన్ జేఏసీ నాయకులు కుంజా అనిల్ చింతూరు జేఏసీ మండల కార్యదర్శి కాకా.సీతారామయ్య.ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ సోడే నారాయణ, కొర్స భద్రయ్య, బెతే ముత్తయ్య, కలుముల మహేష్, కారం.సాయి మడివి రాజు,పొడియం బాబురావు, సోడే రాఘవయ్య, కుంజా శ్రీను, ముచ్చిక బాలకృష్ణ అనిగె చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సున్నం శ్రీనివాసరావు మే,28:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని ముష్టిబండ,నాగుపల్లి గ్రామాల్లో ఎన్టీఆర్102వ జయంతిని ఘనంగా నిర్వహించారు.మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి ఘన నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమంలో




దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎండి వలీపాషా,సొసైటీ మాజీ చైర్మన్ రావు జోగేశ్వరరావు, చిలుకుబత్తుల ఆంజనేయులు,పల్లెల గాంధీ,కూకలకుంట కోనయ్య, కూకలకుంట సురేష్,నందమూరి సూర్యరావు,నందమూరి నాగు,చందా సుబ్బారావు,కూకలకుంట మాధవరావు,జోనబోయిన శ్రీనివాసరావు,ఎలమర్తి కిషోర్, రామకృష్ణ,మండల కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ రాము,కార్యదర్శులు వెంపటి చెన్నారావు,వట్టి రమేష్, నాగుపల్లి గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు కందిమల్ల శ్రీనివాసరావు, పుష్పారావు , ఇస్లావత్ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మాధవాచారి,వడ్డాణ వెంకటేశ్వరరావు,చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కి భారతరత్న ఇవ్వాలి : మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**- ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా ఘన నివాళులు**

**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో సున్నం శ్రీనివాసరావు మే,28:** విశ్వవిఖ్యాత నట సార్వభౌమ దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు దమ్మపేట మండలం మందలపల్లిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నటనతో ప్రత్యేక గుర్తింపు సాధించుకుని ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి విలక్షణ నటుడిగా, రాజకీయ నాయకుడిగా ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన ఎన్టీఆర్ అన్నిరంగాల్లో తనదైన ముద్ర వేశారని..తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పటికీ ఎన్టీఆర్ బ్రతికే ఉంటారని అన్నారు. తెలుగువారు ఎక్కడున్నా గర్వముగా చెప్పుకునే వ్యక్తి,తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచం నలుమూలలు చాటి చెప్పిన గొప్ప మహనీయులు నందమూరి తారక రామారావు వారి సేవలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి భారత అత్యుత్తన్నత పురస్కరం భారతరత్న ఇవ్వాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా విజ్ఞప్తి



చేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా, బుడే, బలుసు గోపి, కృష్ణయ్య, అప్పారావు, మహేష్,దండాబత్తుల కాంతారావు, నాగరాజు,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్, రోడ్డు సేఫ్టీ పై,బాల్య వివాహాలపై జిల్లా పోలీస్ కళా బృందం ద్వారా చింతపల్లి నాయకపు గూడ గ్రామ ప్రజలకు అవగాహన

**పొలిటికల్ పవర్ న్యూస్ కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి. జాడే శ్రీనివాస్.మే,29:** జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదేశాల మేరకు తిర్యాణి పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతపల్లి నాయకపు గూడ గ్రామం లో పోలీస్ కళాబృందం వారు నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు,సైబర్ మోసాలు,గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగింది.కార్యక్రమం భాగంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ..విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండి గుర్తింపు పొందిన దుకాణాలు వ్యాపారుల నుండి విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు.ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్టైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని , తల్లి తండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు



పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు.మంత్రాలు అంటూ ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ శ్రీకాంత్



మరియు పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు రాంచెందేర్,రోహిత్, చంద్రశేఖర్,శ్రీనివాస్, రజిత,సంఘవి పాల్గొన్నారు.

# ముందస్తు ఖరీఫ్ సాగు పదేళ్లలో ఇదే మొదటి సారి

**- పలు చోట్ల పత్తి విత్తనాలేసిన రైతులు**

**- ఈ సారి 1.35 కోట్ల ఎకరాల్లో సాగు**

**- వ్యవసాయశాఖ అంచనా**



**హైదరాబాద్, మే28, పొలిటికల్ పవర్ న్యూస్:** సాధారణంగా ప్రతియేటా జూన్ మొదటివారంలో రాష్ట్రంలోకి ప్రవేశించే నైరుతి రుతుపవనాలు ఈసారి ముందే ఎంటరయ్యాయి. ఈ నెల 26న నైరుతి రుతుపవనాలు ప్రవేశించగా, 27న రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిశాయి. నైరుతి రుతుపవనాలు ప్రవేశించిన వారం రోజులకు రైతులు వివిధ పంటల విత్తనాలు వేస్తారు. సాధారణంగా తెలంగాణలో తొలకరి వర్షాలు జూన్ 8-10 తేదీల మధ్య కురుస్తాయి. ఈసారి ఈ నెల 26 నుంచే తొలకరి వర్షాలు మొదలు కావడం.. గత పదేళ్లలో ముందస్తుగా వచ్చిన వర్షాకాలమని వాతావరణ శాస్త్రవేత్తలు చెప్పారు. 2023లో జూన్ ఐదో తేదీన, 2024లో జూన్ మూడో తేదీన తెలంగాణలో తొలకరి వర్షం కురిసింది. ఈ సారి తొలి 2 రోజుల్లోనే సాధారణ స్థాయిని మించి వర్షపాతం నమోదు కావడంతో ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుకు అన్నదాతలు సమాయత్తమవుతున్నారు. అడపాదడపా కురిసిన వర్షాలతో దుక్కులు దున్ని పంట భూములను సాగుకు సిద్ధం చేసిన రైతులు.. వివిధ పంటల విత్తనాలు విత్తేందుకు సిద్ధమయ్యారు. ఇటీవలే కొన్ని చోట్ల పత్తి విత్తనాలు నాటిన రైతులు.. మిగతా ప్రాంతాల్లో శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో 1.35కోట్ల ఎకరాల్లో పంటలు సాగవుతాయని వ్యవసాయశాఖ ఖరీఫ్ ప్రణాళికలో పేర్కొంది. వరి, పత్తి, మొక్కజొన్న, సోయాబీన్, మినుములు, పెసళ్లు, వేరుశనగ, ఆముదం, నువ్వులు సాగు చేస్తారని తెలిపింది.

# కిశోర బాలికలకు 'ఇందిరమ్మ అమృతం'!

**- పైలట్ ప్రాజెక్టుగా మూడు జిల్లాల్లో అమలు**

**- బాలికలకు పల్లీ, చిరుధాన్యాల పట్టీలు**

**- నేడు కొత్తగూడెంలో ప్రారంభోత్సవం**

**హైదరాబాద్, మే 28, పొలిటికల్ పవర్ న్యూస్:** కౌమార బాలికలకు పౌష్టికాహారాన్ని అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'ఇందిరమ్మ అమృతం' పథకాన్ని అమలు చేయనుంది. 14 ఏళ్ల నుంచి 18 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన కిశోర బాలికల్లో రక్తహీనతను తగ్గించడంతో పాటు వయస్సుకు తగిన బరువు పెరిగేలా చేయాలనే ఉద్దేశంతో ఈ కొత్త పథకాన్ని రూపొందించింది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం, కుమ్రం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో 50,269 మందికి పల్లి, చిరుధాన్యాలతో తయారైన పట్టీలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కౌమార బాలికలకు ఉచితంగా పంపిణీ చేయనుంది. పల్లీలు, రాగులు, సజ్జలు, కొర్రలు, అరికెలు, వరిగెలు, సామలు వంటి చిరుధాన్యాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలుండటంతో వాటితో తయారు చేసిన పట్టీలను వారికి నెలకు 30 చొప్పున అందజేస్తారు. వీటి తయారీ, నిల్వలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశం పరిశీలనకు కమిటీ కూడా ఏర్పాటైంది. ఈ ప్రాజెక్టు ద్వారా పొందిన అనుభవాల ఆధారంగా పథకాన్ని ఇతర జిల్లాలకూ విస్తరింపజేస్తారు. కొత్తగూడెంలో ఈ పథకాన్ని గురువారం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించనున్నారు. కౌమార బాలికలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగం కావాలని సీతక్క కోరారు. కాగా, ఈ పథకంలో భాగంగా ఆరోగ్యశాఖ ద్వారా అవసరమైన బాలికలకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను అందిస్తారు. సెర్ప్ సహకారంతో బాలికల జీవన నైపుణ్యాలను అభివృద్ధి



చేసే కార్యక్రమాలు చేపడతారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో వీరి కోసం పోషకాహార చైతన్యం, బాల్య వివాహాలు, లింగ వివక్ష, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, బాలికల చట్టాలపై అవగాహన కల్పిస్తారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి ఉద్యోగావకాశాలను మెరుగుపరుస్తారు.

# మాజీ ముఖ్యమంత్రిని కలిసినబద్వేల్ఎమ్మెల్యే సుధా మరియు బి.కోడూరువైసిపినాయకులు





**కడప పొలిటికల్ పవర్ బ్యూరో మే 28 న్యూస్:**-బుధవారంతాడేపల్లి లోని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి, నివాసము నందు బద్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్. ఎమ్మెల్యేసుధా,ఆధ్వర్యంలో బి కోడూరు మండల జడ్పిటిసి, దావీదు, మరియు వారి కుటుంబ సభ్యులు, మరియు బద్వేల్ జడ్పిటిసి వంకెల చిన్న పోలిరెడ్డి,వైఎస్ఆర్సిపి కడప జిల్లా సెక్రెటరీ వంకెల పెద్ద పోలి రెడ్డి, మరియు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## పశువుల అక్రమ రవాణా ను నియంత్రించేందుకు

# అంతర్ జిల్లా చెక్ పోస్ట్ లు ఏర్పాటు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్.**

**( పొలిటికల్ పవర్ అండ్ పిఎన్ 9 టీవీ జగిత్యాల జిల్లా బ్యూరో )**



పశువుల అక్రమ రవాణాను నిరోధించడానికి జిల్లాలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిరంతరగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చెక్‌పోస్టుల లో 24 గంటలూ నిరంతర నిఘాలో ఉంటాయనీ, పోలీసు శాఖ పశుసంవర్ధక శాఖ సిబ్బంది షిఫ్టుల వారీగా సమన్వయంతో పనిచేస్తారని ఎస్పీ వివరించారు. పశువుల రవాణా అనేది నియమ నిబంధనల ప్రకారమే జరగాలని, అనుమతి పత్రాలు లేకుండా ఆవులు, దూడలను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పశు వులను రవాణా చేసే ప్రతి వాహనంతో చెల్లుబాటు అయ్యే పత్రాలు తప్పనిసరిగా ఉండాలనీ, ఎవ్వరు తమ ఆధారాలు లేకుండా రవాణాలో పాల్గొనరాదని సూచించారు. ఏ వ్యక్తి లేదా సంస్థ స్వయంగా వాహనాలను ఆపకూడదనీ, విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అనుమానాస్పద రవాణా గమనించిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ సూచించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో ద్వేషపూరిత, రెచ్చగొట్టే అసభ్యకరమైన పోస్టులు పెడితే, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి మీడియా మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసినట్టు ఎస్పీ పేర్కొన్నారు.

# మండలంలో ఐటీడీఏ పీవో రాహుల్ పర్యటన పాల్గొన్న ఎంపీడీవో ప్రవీణ్ కుమార్





**పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వరావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష మే 28** గోగులపూడి గ్రామంలో కొండారెడ్డి లకు స్వయం ఉపాధి కింద స్వయంగా వెదురు అల్లికలు, ఊది బత్తిలా తయారీ లో ఐటిడిఎ వారి ఆధ్వర్యంలో శిక్షణ 30 రోజులు ఇవ్వడం జరిగింది. శిక్షణ పొందిన వారికీ ఐటిడిఎ పిఓ రాహుల్ సర్టిఫికెట్ లు ప్రదానం చేయడం జరిగింది. అలాగే తిరుమల కుంట గ్రామంలో కూడా కొండారెడ్డి లతో ముఖ ముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వారి సమస్యలు తెలుసుకోవటం జరిగింది. అక్కడ బి టెక్ చదువుకున్న ఒక విద్యర్థికి లాప్టాప్ ఇస్తాం అని అలాగే అంకంపాలెం హాస్టల్ లో సీట్ కేటాయించే విదంగా చూస్తానని సైడ్ డ్రైన్ మరియు సీసీ రోడ్డు కి ఎస్టిమేషన్ వేయించి పంపించారని,వాటి మంజూరికి ప్రయత్నం చేస్తానని, స్వయం ఉపాధి కింద శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు